క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



మద్దూరు: కొత్తపల్లి మండలంలోని నిడ్జింతలోని పోలింగ్ కేంద్రాలు 112, 113, 114, 115లను ఎంపీడీఓ జయరాములు శనివారం పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న రిపేర్లను వెంటనే పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. అలాగే ఓటర్ల కనబడేలా పోలింగ్ కేంద్రం నంబర్లు రాయించాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో రిజిస్టర్లను పరిశీలించారు. పోలింగ్ స్లిప్‌ల పంపిణీపై బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు.

రోడ్డుకు అడ్డంగా ముళ్లకంప



ధన్వాడ: మండల కేంద్రంలోని కంసాన్‌పల్లికి వెళ్లే ప్రధాన రోడ్డుపై అడ్డంగా ముళ్లకంప వేయడంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. గతకొద్ది రోజుల క్రితం కల్వర్టును తవ్వి మట్టిని తొలగించి గ్రామ పంచాయతీ వారు ముసివేశారు. మిగతా భాగం అలాగే వదిలేసి ముళ్లకంపను అడ్డంగా వేశారు. దీంతో కంసాన్‌పల్లి, గున్ముక్ల, యంనోనిపల్లి, మంత్రోనిపల్లి గ్రామాలకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న కొద్ది స్థలంలో పశువులను కట్టెస్తున్నారని, అధికారులు స్పందించి కల్వర్టుపని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

పూర్వ ఉపాధ్యాయుడికి సన్మానం



మరికల్: విద్యా బుద్దులు నేర్పించిన ఉపాధ్యాయుడికి పూర్వ విద్యార్థులు శనివారం సన్మానించారు. 1980–81లో మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో చదివిన పూర్వ విద్యార్థులు గత ఏడాది నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వృద్ధాప్యంతో హాజరుకాని అనంతకృష్ణయ్యను తననివాసంలో కలిసి సన్మానించారు. గత జ్ఞాపకాలను ఉపాధ్యాయుడితో పంచుకున్నారు. కార్యక్రమంలో ఆంజనేయరెడ్డి, కాశీనాథ్‌గౌడ్, రాంచంద్రయ్య, ఆనంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ అందజేత



కృష్ణా: మండలంలోని ముడుమాల్ గ్రామానికి చెందిన ఆనంద్ పూజారి, రాయచూర్‌కు చెందిన శరణబసవ అనే వ్యక్తులు ఇటీవల తమ సెల్‌ఫోన్లు పొగొట్టుకోవడంతో వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్‌ఐ నవీద్ సీఈఐఆర్ ఫోర్టల్ ద్వారా సెల్‌ఫోన్లను గుర్తించి, వాటిని రికవరీ చేసుకున్నారు. కాగా శనివారం ఆ ఫోన్లను వారికి అందించారు. ఈ మేరకు.. ఎస్‌ఐ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఫోన్లను డబ్ల్యూడబ్ల్యూ. సీఈఐఆర్. జీఓవీ. ఇన్ అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి అందులో వారి పూర్తి వివరాలను పొందుపర్చాలని కోరారు. ఈ విధంగా చేసినట్లయితే ఫోన్లు పొగొట్టుకున్నా సులభంగా రికవరీచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందులో కానిస్టేబుల్ తేజ, ఇతర సిబ్బంది ఉన్నారు.

మురుగు కాలువ నిర్మించాలి

మాగనూర్:మండలంలోని వడ్వాట్‌లో ప్రధాన రహదారుల వెంబడి మురుగు కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి రైతువేదిక వరకు సీసీరోడ్డు పక్కన మురుగు కాల్వ లేకపోవడంతో దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగుతో చాలా రోగాలు వస్తున్నాయని సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్

- ప్రయాణికులకు తంటాలు
- కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు
- ఆధునికీకరణపై నీలినీడలు



మరికల్ ఆర్టీసీ బస్టాండ్

మరికల్: మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం 1983లో చేపట్టారు. కొన్నాళ్లపాటు మంచి సేవలు అందించిన అధికారులు రాన్రాను ఈ బస్టాండ్ గురించి పట్టించుకోవడం మానేశారు. దీంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. మరికల్ మీదుగా ప్రతినిత్యం నారాయణపేట, మహబూబ్‌నగర్, ఆత్మకూర్, గుంటూర్, గోవా, రాయచూర్, గుల్బర్గా, యాదగిరి, బెల్గాం తదితర పట్టణాలకు ఆర్టీసీ బస్సులు రాకపోకలు కొనసాగుతుంటాయి. కానీ, మరికల్ బస్టాండ్ తలరాత మారకపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. మరికల్ తరహాలోనే మక్తల్, మద్దూర్, కోస్గి బస్టాండ్‌లో సైతం సమస్యలు తిష్టవేయడం ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తుంది.

తిష్టవేసిన సమస్యలు..

బస్టాండ్ ఆవరణలో నిలువ, నీడ లేక కనీసం కూర్చోవడానికి లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పదిరోజుల క్రితం ఆర్టీసీ అధికారులు తాత్కాలికంగా బస్టాండ్ ఆవరణలో మట్టివేసి గుంతలను పూడ్చివేయించారు. ఆత్మకూర్–మరికల్ మధ్యన నారాయణపేట డిపో నుంచి కాకుండా వనపర్తి డిపోకు చెందిన రెండు బస్సులను నడిపిస్తున్నారు. ఈ రూట్‌లో సరైనా బస్సులు లేక ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఈ రూట్‌లో కనీసం ఆరు బస్సులను నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆధునికీకరణ జరిగేనా..?

గత ప్రభుత్వం మరికల్ ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు మార్చేందుకు రూ. 1.20కోట్లను మంజూరు చేసింది. అయితే శాసనసభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో అప్పట్లోపనులు ప్రారంభం కాలేదు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో బస్టాండ్ ఆధునీకరణ మరమ్మతులు చేపడుతారా లేదా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం బస్టాండ్ ఆధునీకరణ కోసం సీడీపీ నిధులు మంజూరు చేస్తే బస్టాండ్ ప్రాంగణంలోకి వర్షాపునీరు రాకుండా పక్కాగా డ్రెయినేజీ, సీసీరోడ్లు, ప్రయాణికుల సౌకర్యార్థంకోసం నాణ్యమైన ఫర్నీచర్, నీటివసతి, క్యాంటీన్‌పై ఉన్న రేకులను తొలగించి శ్లాబ్ వేయాలని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

తాగునీటి వసతి కల్పించాలి..



వేసవిలో తాగునీటి వసతి లేక ప్రయాణికులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే బస్టాండ్‌లో క్యాంటిన్, కూర్చొవడానికి సీట్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గత 30ఏళ్ల నుంచి బస్టాండ్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రయాణిలకు ఇబ్బందులు తప్పడం లేదు.

– తిరుపతయ్య, అప్పంపల్లి

నిధులు మంజూరు చేయాలి



బస్టాండ్ ఆధునీకరణ కోసం గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఎన్నికల కోడ్ కారణంగా తిరిగి వెళ్లడం జరిగింది. ప్రస్తుతం కొత్త ప్రభు త్వం గత నిధులను మళ్లీ మంజూరుచేసి టెండర్ వేయాలి. బస్టాండ్‌లో నెలకొన్న కనీస సౌకర్యాలతోపాటు సీసీరోడ్లు తదితర సమస్యలు పరిష్కరించాలి.

– రాజేశ్వర్‌రెడ్డి, మరికల్

గుంతలు పూడ్చాం..

బస్టాండ్ ఆవరణలో గుంతలు ఏర్పడడంతో వాటిని ఇటీవల మట్టివేసి పూడ్చాం. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులు పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నాయి. ఒకవేళ నిధులు మంజూరైతే బస్టాండ్ ఆధునీకరణ పనులు చేయిస్తాం.

– లక్ష్మీసుధా, డీఎం నారాయణపేట

బీజేపీ విజయం కోసం కృషిచేయాలి



దేవాలయంలో పూజలు చేస్తున్న నాయకులు

మక్తల్: పాలమూరు బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే. అరుణమ్మ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర బీజేపీ నాయకురాలు స్నిగ్ధారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుడిగండ్లలో బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించి మాట్లాడారు.. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమంకోసం కృషి చేస్తుందన్నారు. కేంద్రం నుంచి నిధులు ఇంటింటికీ చేరుతున్నాయని, సంక్షేమ పథకాలను సద్వినియాగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చైర్మన్ పావనీ, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రాములు, కన్వీనర్ కర్నిస్వామి, కౌన్సిలర్ కర్నిలక్ష్మి, ప్రసన్నరెడ్డి, శేఖర్, ఆంజనేయులు, మోహన్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఓటమి భయం పట్టుకుంది..

ధన్వాడ: సీఎం రేవంత్‌కు ఓటమి భయం పట్టుకుందని అందువల్లే ఆయన దేవుళ్లపై ఒట్టువేసి ఓట్లు అడుగుతున్నారని ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పార్లమెంట్ సమన్వయకర్త శంకరోల్ల రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక గ్యారంటీ కూడా అమలు చేయలేదని ఫలితంగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని ఆయన ఆరోపించారు. ఓబీసీసెల్ జిల్లా కన్వీనర్ లంకాల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మాకం సురేందర్, వాకిటి మల్లేష్, వడ్డే శ్రీరామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలోని మనిపూర్‌తండాలో నాయకులు ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని ఇంటింటిప్రచారం చేశారు. గోవింద్, నారాయణ, వెంకటేష్, నరేష్ పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని ఆయా గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ మేరకు.. ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కేంద్రప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే భరత్‌సింహారెడ్డి, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, భాస్కర్, తిరుపతిరెడ్డి, నరాల నారాయణ, కుర్వసత్యం, నరేందర్‌రెడ్డి, రవికుమార్, బ్రహ్మానందారెడ్డి పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

మక్తల్: మండలంలోని మాద్వార్ గ్రామ పరిధిలో అక్రమంగా ఇద్దరు వ్యక్తులు బైక్‌పై మద్యం తీసుకెళ్తున్న సమయంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి రూ.47,040 విలువైన 77.88 లీటర్ల మద్యం పట్టుకున్నారు. మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వైబి లక్ష్మిరెడ్డి తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

నారాయణపేట: జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 7గంటల నుంచి 10 గంటల వరకు సివిల్ –1 ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహమ్మద్ రఫీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ –1 ఫీడర్ పరిధిలో బస్సు డిపో, సాయివిజయ్ కాలనీ , సింగార్ బేస్ కాలనీ, శాశనపల్లి రోడ్, సరాఫ్ బజార్, కుమ్మరివాడి, దర్గా, సుభాష్ రోడ్, శాంతినగర్, దామరగిద్ద రోడ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

ఆర్థిక సాయం అందజేత



ధన్వాడ: మండలంలోని హన్మాన్‌పల్లి గ్రామానికి చెందిన దివంగత మైనొద్దీన్ మూడో కుమార్తె వివాహానికి ఆయన పదో తరగతి మిత్రులు ఇంజమూరు మాజీ సర్పంచ్ డి.రాజు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నాగిరెడ్డి, వెంకటయ్య, ధారాసింగ్, లక్ష్మణ్‌లు రూ.15 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆర్థికంగా లేకపోవడంతో అమ్మాయి పెళ్లి ఖర్చుల నిమితం రూ.15 వేలు మైనొద్దీన్ భార్యకు శనివారం అందజేశామన్నారు. తమ స్నేహితుడు మైనొద్దీన్ లేని లోటును ఎవరూ తీర్చలేరని వారు అన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి



కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ఊట్కూరు: జాతీయ ఉపాధిహామీలో పనిచేస్తున్న కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు అబ్దుల్ సలీం అన్నారు. శనివారం మండలంలోని బిజ్వార్ గ్రామ శివారులో ఉపాధిపనులు కొనసాగుతున్న ప్రాంతాలకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. వేసవిలో ఎండలు మండిపోతున్న కనీస సౌకర్యాలు కల్పించలేదని, నీడకోసం టెంట్లు, తాగునీరు అందించాలన్నారు. జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ 200రోజులు పని కల్పించాలని, రోజువారి కూలీని రూ.600కి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, రాము, రామప్ప, ఎల్లప్ప, కూలీలు దాసరి పద్మ, రమేష్, సత్యమ్మ, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆటో, బైక్ ఢీకొని ముగ్గురికి గాయాలు

మరికల్: ఆటో, బైక్ ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలైన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. దేవరకద్ర నుంచి మరికల్‌కు వస్తున్న ఆటో ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో ఆటోలో ఉన్న కిష్టాపూర్‌కు చెందిన వెంకటప్ప, వింజమ్మ, బైక్‌పై ఉన్న తీలేర్‌కు చెందిన బాల్‌రాజ్‌కు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని 108 అంబులెన్స్‌లో చికిత్సనిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసునమోదు చేశారు.

లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలి



ఏఈకి వినతిపత్రాన్ని అందిస్తున్న గ్రామస్తులు

మరికల్: మండల కేంద్రంలోని సరస్వతీ కాలనీలో లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని శనివారం ట్రాన్స్‌కో ఏఈ రవికాంత్‌కు గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు. గతనెల రోజుల నుంచి లో ఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉండటంతో బోరు మోటార్లు, ఇంట్లో ఫ్యాన్లు తిరగడం లేదన్నారు. దీంతో వేసవి కారణంగా ఇంట్లో ఉండలేక పోతున్నామని వారు ఏఈకి తెలిపారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆయన రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తామని వారికి హామీచ్చారు. కార్యక్రమంలో కమల్, ఆంజనేయులు, శ్రీనివాస్, చారి, బాల్‌రెడ్డి, నర్సింహులు, మహిముద్, మహ్మద్ పాల్గొన్నారు.

డాన్స్ శిక్షణ తరగతులు ప్రారంభం

మరికల్: విద్యార్థులు తమకు ఇష్టమైన రంగంలో రాణించేందుకు డాన్స్ కూడా ఓ భాగమని జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్ అన్నారు. మండల కేంద్రంలో హర్ట్‌బీట్ డాన్స్ అకాడమిక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాన్స్‌శిక్షణ తరగతులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. వేసవిలో విద్యార్థుల సమయం వృథా చేయకుండా డాన్స్ శిక్షణ తరగతులు నిర్వహించడం బాగుందన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రామకృష్ణ, బాల్‌రెడ్డి, గోవర్ధన్, శేఖర్, రాజు, మల్లారెడ్డి పాల్గొన్నారు.



అంబేడ్కర్ జాతరను విజయవంతం చేయాలి



జాతర వాల్‌పోస్టర్‌ను విడుదలచేస్తున్న నాయకులు

ఊట్కూరు: జిల్లా కేంద్రంలో వచ్చేనెల 2న నిర్వహించే అంబేడ్కర్ జాతరను విజయవంతం చేయాలని అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు కొప్పు శంకర్ కోరారు. శనివారం మండలంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జాతర వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ జాతరను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్నిగ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండన్ భరత్, దళిత సంఘాల నాయకులు బలరాం, రాజు, వెంకటేష్, వెంకటప్ప, మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



కొల్లంపల్లి ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న కేంద్ర బలగాలు

నారాయణపేట రూరల్: ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు వినియోగించుకునే స్వేచ్ఛ ఉందని, భయపడకుండా ధైర్యంగా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొల్లంపల్లి, లింగంపల్లి గ్రామాల్లో టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికల సంఘం, పోలీస్‌శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఏలాంటి రకాలుగానైన భయభ్రాంతులకు గురిచేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. డబ్బులు, గిఫ్టుల రూపకంగా ఇస్తే తీసుకొవద్దని, స్వచ్ఛందంగా నచ్చిన వ్యక్తులకు ఓటు వేయాలన్నారు. ఎన్నికల విషయంలో ఎవరైన అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన వెంటనే డయల్ 100కు సమాచారమివ్వాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 'పేట' క్రీడాకారులు



క్రీడాకారులను అభినందిస్తున్న సీడీపీఓ శ్రీలత

నారాయణపేట రూరల్: జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు శనివారం సూర్యపేటకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక మినీస్టేడియం గ్రౌండ్‌లో వారికి ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత వారికి అభినందనలు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి చేరాలని, జిల్లా పేరును దేశ వ్యాప్తంగా గుర్తించే స్థాయికి తీసుకురావాలన్నారు. క్రీడల్లో రాణించడంతో ఉన్నత చదువులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ సంఘం జిల్లా సెక్రటరీ రమణ, కోచ్ జగదీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మద్దూరు: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శనివారం మద్దూరు, కొత్తపల్లి మండలాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఉమ్మడి మండలంలోని మోమినాపూర్, రెనివట్ల, భూనీడ్, పల్లెర్ల, మద్దూరు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. పల్లెర్లలో మండల అధ్యక్షుడు నర్సింహ, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పార్టీ నాయకులు సంజీవ్, వెంకటయ్య, సంజీవ్‌గౌడ్ తదితరులు ఉపాధిహామీ కూలీలతో ఆరు గ్యారంటీల గురించి వివరిస్తూ కాంగ్రెస్‌కు ఓటువేయాలని కోరారు. కార్యక్రమాల్లో ఆయా పార్టీ గ్రామా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం



పేటలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి

నారాయణపేట: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ వ్యవస్థాపించి అలుపెరగని పోరాటంతో 14ఏళ్ల ఉద్యమించడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. బంగారు తెలంగాణ...అభివృద్ధి దిశగా పాలన అందించిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకే దక్కిందన్నారు. జెడ్పీటీసీ అంజలి, మండల అధ్యక్షుడు వేపూరి రాములు, పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, నాయకులు గందెచంద్రకాంత్, బండి శివరాంరెడ్డి, సురేందర్‌రెడ్డి, యాంకి హన్మంత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మరికల్: మండల బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, శేఖర్, బసంత్, రామస్వామి, గోపి, హన్మిరెడ్డి, జగదీష్, రవి, కమల్, నరసింహారెడ్డి, నర్సింహులు, శ్రీను, ప్రకాష్‌శెట్టి పాల్గొన్నారు.



మక్తల్‌లో..

మక్తల్: బీఆర్‌ఎస్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో పట్టణ అధ్యక్షుడు చిన్నహన్మంతు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ మేరకు.. మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి నిరంతరంగా కృషి చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు హన్మంతు, అన్వర్, ఎల్లారెడ్డి, గోవర్ధన్, శంకర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మునిరంగా స్వామి జాతర



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న నాగరాజ్ గౌడ్

అమరచింత: మండలంలోని నందిమళ్లలో వెలిసిన చింతల మునిరంగా స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తొమ్మిది జతల ఎడ్లు పాల్గొనగా పోటీలను టీపీసీసీ కల్లుగీత సంఘం రాష్ట్ర నాయకుడు కేశం నాగరాజ్‌గౌడ్ ప్రారంభించారు. మొదటి బహుమతిని సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డికి చెందిన ఎద్దులు సాధించగా.. బహుమతిగా రూ.50 వేల నగదు అందుకున్నారు. రెండో బహుమతిని ఉమారెడ్డిశ్రీవల్లి ప్రకాశం జిల్లాకు చెందిన ఎద్దులు సాధించి రూ.40 వేల నగదు, మూడో బహుమతిని కుర్వకర్రెప్ప గొర్లకాన్ దొడ్డి, గద్వాల జిల్లా వాసి ఎద్దులు సాధించి రూ.30 వేల నగదును బహుమతిని అందుకున్నారు. అదే విధంగా నాలుగో బహుమతిని సుబ్రహ్మణేశ్వర రెడ్డికి చెందిన ఎద్దులు సాధించి రూ.20 వేల నగదు, ఐదో బహుమతిని గద్వాల జిల్లా గార్లపాడ్‌కు చెందిన రామాంజనేయులుకు చెందిన ఎద్దులు సాధించి రూ.10 వేల నగదు బహుమతులు అందుకున్నారు. విజేతలకు నగదు బహుమతులను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సొంతంగా అందించారని నిర్వాహకులు తెలియజేశారు.

అన్నిదానాల కన్న రక్తదానం ఎంతో గొప్పది



శిబిరాన్ని ప్రారంభిస్తున్న నీలగిరి శాలిమఠం పీఠాధిపతి సుగురేశ్వర స్వామి

అమరచింత: ప్రమాదకర పరిస్థితుల్లో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి రక్తం లేక కొన ఊపిరితో ఉన్నవారికి దాతలు ఇచ్చిన రక్తం సంజీవణిగా మారి వారి ప్రాణం కాపాడుతుందని నీలగిరి శాలిమఠం పీఠాధిపతి సుగురేశ్వర స్వామి అన్నారు. పట్టణానికి చెందిన శబరినాథ్ గౌడ్, అక్షయ జ్ఞాపకార్థం శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దానం చేయడం మనిషి ధర్మమని, కొందరు ఆకలితో ఉన్నవారికి ఆహారం అందిస్తారని, మరికొందరు ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి తమ రక్తం దానంగా ఇచ్చి ఆదుకుంటారని, అలాంటి వ్యక్తులు మనుషుల్లో దేవుళ్లలాంటి వారన్నారు. పాలమూర్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది యువకులు పాల్గొని రక్తం దానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సురేష్ కుమార్, టీపీసీసీ గీతకార్మిక డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్‌గౌడ్, శ్రీలన్‌గౌడ్, గురుస్వామి గోపాలకృష్ణమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

అమరచింత: ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తున్నామని డాక్టర్ నిస్సార్ అహ్మద్ తెలిపారు. పట్టణంలోని ఐదో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. చిన్నారుల్లో అధికంగా కడుపునొప్పి, తామర, రక్తహీనత వంటివి వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. వీటి కోసం ఏ విటమిన్ సిరప్‌ను అందించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ రాధిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.